క్లుప్తంగా

పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలి



వాజేడు: ప్రకృతి అందాలను వీక్షించడానికి వచ్చే పర్యాటకులు జలపాతాల వద్ద డేంజర్ బోర్డులను దాటి వెళ్లొద్దని ఎస్సై రేఖ అశోక్ అన్నారు. ఆదివారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ.. పర్యాటకులు ప్రకృతి అందాలను వీక్షించడానికి మూడు రాష్ట్రాల నుంచి వస్తుంటారని వారు బొగత జలపాతం, దుసపాటి లొద్దితో పాటు అడవుల అందాలను చూడటం పరిపాటన్నారు. జలపాతాల వద్ద పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితిలో డేంజర్ జోన్ బోర్డులను దాటి లోపలికి వెళ్లవద్దని సూచించారు.

నూతన కమిటీ ఎన్నిక



కాటారం: మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో ఆదివారం మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మంథన చిరంజీవి, గౌరవ అధ్యక్షుడిగా చిట్యాల చంద్రయ్య, మండల ఉపాధ్యక్షులుగా కూటపర్తి శ్రీనివాస్, మంథని సతీశ్, మండల కార్యదర్శిగా కుర్రాళ్ల సాయికుమార్, కోశాధికారిగా బొల్లి సతీశ్, ప్రచార కార్యదర్శిగా రమేశ్, సంయుక్త కార్యదర్శిగా సామ్యూల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహేశ్ ఎన్నికయ్యారు. ఎమ్మెస్పీ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జ్ మంథన సామ్యెల్, భూపాలపల్లి ఇన్‌చార్జ్ అంబాల చంద్రమౌళి, హాజరై నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

ఆర్థిక సాయం



ఏటూరునాగారం: మండల కేంద్రంలోని 3వ వార్డుకు చెందిన ఎర్రెల్ల నీలమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో ఆదివారం బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు తక్షణ సాయం కింద రూ.5వేలు అందించగా వాటిని నాయకులు తాడూరి రఘు, బాసపుల్లయ్య బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎర్రల్ల స్వరూప సారయ్య, చిప్ప నాగరాజు, ఎండి ముస్తాఫా, దడిగల లక్ష్మణ్ పాల్గొన్నారు.

గుడుంబా పట్టివేత

చిట్యాల: మండలంలోని అందుకుతండా గ్రామానికి చెందిన భూక్యా కార్తీక్ 12 లీటర్ల గుడుంబాను తరలిస్తుండగా ఆదివారం గ్రామ శివారులో పట్టుకున్నట్లు ఎస్సై జంగిలి రమేష్ తెలిపారు. అందుకుతండా గ్రామంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. అతడి సంచిని తనిఖీ చేయగా 12లీటర్ల గుడుంబా దొరికింది. కార్తీక్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు. ఈ తనిఖీల్లో హెడ్‌కానిస్టేబుల్ జి. వీరారెడ్డి, నవీన్, లాల్‌సింగ్ ఉన్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

టేకుమట్ల(రేగొండ): వయోభారంతో వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని తిరుమలగిరిలో వెలుగు చూసింది. గ్రామానికి చెందిన గుండారపు పెద్దరాజిరెడ్డి(80) వయోభారంతో పాటు అనారోగ్య కారణాలతో శనివారం ఉదయం ఇంటి నుంచి వెళ్లి మండలంలోని పాండవుల గుట్ట సమీపంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించగా వారు అక్కడకు చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. దీనిపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

ఏటూరునాగారం: విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని శివాపురం గ్రామంలో ఆదివారం చోటచేసుకుంది. స్థానికులు, బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నక్కల రాజు అనే రైతుకు చెందిన ఆవు పంట పొలాల సమీపంలో మేత మేస్తుండగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు అమర్చిన ఎర్త్ వైర్‌కు తాకి విద్యుత్ షాక్‌గురై అక్కడికక్కడే మృతి చెందింది. బాధిత రైతు రాజు ఆవు పాలు అమ్ముకొని కుటుంబాన్ని పోషించుకునేవాడు. విద్యుదాఘాతంలో ఆవు చనిపోవడంతో రైతు ఆందోళన చెందుతున్నారు. ఆవు రూ.40వేలు విలువ చేస్తోందని, పరిహారం ఇప్పించి ఆదుకోవాలని రాజు విద్యుత్‌శాఖ అధికారులను కోరారు.

కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి



మొగుళ్లపల్లి: నినాదాలు చేస్తున్న గండ్ర సత్యనారాయణరావు

మొగుళ్లపల్లి: గ్రామ పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారం నాలుగో రోజుకు చేరుకోగా గండ్ర సత్యనారాయణ రావు గారు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం పంచాయతీ కార్మికులపై వివక్షత చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోలినేని లింగారావు, ముఖ్య నాయకుడు తక్కళ్లపల్లి రాజు తదితరులు ఉన్నారు.

కాటారం: తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ కాటారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో గ్రామపంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మె కొనసాగింది. కార్మికుల సమ్మెకు బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు జనగామ రవికుమార్, కందుగుల రాజయ్య, డివిజన్ అధ్యక్షుడు రామిళ్ల రాకేశ్ మాట్లాడుతూ.. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాపు, సెక్టర్ అధ్యక్షుడు బీరెల్లి మహేశ్, గ్రాపంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

మహాముత్తారం: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం నాలుగోవ రోజు కొనసాగింది. మండల కేంద్రంలో నిర్వహించిన సమ్మెలో మండల అధ్యక్షుడు సపియోద్దీన్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయితీ సిబ్బందిని వెంటనే పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి భూక్యా రతన్‌సింగ్, ప్రధాన కార్యదర్శి పుల్యాల రాజు పాల్గొన్నారు.



కాటారం: సమ్మెకు మద్దతు తెలుపుతున్న బీఎస్పీ నాయకులు



ఏటూరునాగారం: సమ్మెలో పాల్గొన్న పంచాయతీ సిబ్బంది

పెరిక కుల సంఘం కార్యవర్గాల ఎన్నిక

టేకుమట్ల: టేకమట్ల మండల పెరిక కుల సంఘం కార్యవర్గాన్ని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు సూరం రవీందర్ ప్రకటించారు. ఆదివారం టేకుమట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిటీ సభ్యునులను ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షుడిగా లగిశెట్టి శంకర్, ప్రధాన కార్యదర్శిగా ఇండ్ల రాజేందర్, కోశాధికారిగా సాంబయ్య, ఉపాధ్యక్షులుగా శంకరయ్య, రాజేందర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా సుధాకర్, ప్రచార కార్యదర్శిగా కొమురయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెరిక సంఘం ప్రధాన కార్యదర్శి కారుకూరి నారాయణ, కార్య నిర్వాహక కార్యదర్శి కుమారస్వామి, ఉపాధ్యక్షులు కానుగంటి శ్రీనివాస్, ఎంబాడి రవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి రాజమౌళి పాల్గొన్నారు.



టేకుమట్ల: నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

చిట్యాలలో..

చిట్యాల: చిట్యాల మండల పెరిక కుల సంఘం కార్యవర్గం ఎన్నికైనట్లు జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షుడు సూరం రవీందర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధ్యక్షుడిగా శ్రీరాం నగేష్, ప్రధాన కార్యదర్శిగా అచ్చె భాస్కర్, ఉపాధ్యక్షులుగా నలిమల మల్లేష్, వనపర్తి కుమార స్వామి, కోశాధికారిగా వంగాల రమేష్, కార్యనిర్వహక కార్యదర్శి నలిమిల శంకర్, ప్రచార కార్యదర్శిగా నీలం ప్రవీణ్ ఎన్నుక్కున్నట్లు తెలిపారు.

సీఐకి సన్మానం



సీఐని సన్మానిస్తున్న సొసైటీ సభ్యులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం స్థానిక సీఐ మండల రాజును రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్(ఆర్టీఐ), హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 50 మంది నిరుపేదలకు నోటు బుక్కులు, పెన్నులు అంది ంచాలని సొసైటీ సభ్యుడు అమ్జద్‌పాషా సీఐకి అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సాయం చేయాలనే ఆలోచన రావడం అభినందనీయమన్నారు.ఆర్టీఐ మండల అధ్యక్షుడు లొటపెటల రాజేష్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ చెన్న భిక్షపతి, జనరల్ సెక్రెటరీ బద్ది బుచ్చిబాబు, కూనూరు మహేష్, మనోజ్, సర్దార్‌పాషా పాల్గొన్నారు.

కేసు నమోదు

కాటారం: మండలానికి చెందిన బానోత్ కిషన్ నాయక్ అనే వ్యక్తిని కులంపేరుతో దూషించిన విషయంలో మండల కేంద్రానికి చెందిన చీమల వెంకటస్వామి అనే వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. భూమికి సంబంధించిన విషయంలో తనపై వెంకటస్వామి కులం పేరుతో దూషించడని కిషన్‌నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 2002-03 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరు ఒకచోట కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం నాటి గురువులను మెమోంటో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతాచార్యులు, సుదర్శన్‌శ్రీమతి, వెంకటేశ్వర్లు, వెంకటరమణారెడ్డి, ఓదేలు, రాజేందర్, పూర్వ విద్యార్థులు రమేష్, రాజేందర్, సురేష్, రాజు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవ చేయడమే లక్ష్యం

ములుగు: ప్రజా సేవ చేయడమే లక్ష్యమని అని మున్సిపల్ కమిషనర్(వీఆర్‌ఎస్) భూక్యా దేవ్‌సింగ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని డీఎల్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం చేపట్టిన నియోజకవర్గ ప్రజల ఆత్మీయ సమ్మేళన సభను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2000 మంది ప్రజలు హాజరుకాగా, ముందుగా గట్టమ్మ ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించి ద్విచక్రవాహనాలు, టాటా ఏస్ వాహనాలతో గట్టమ్మ ఆలయం నుంచి డీఎల్‌ఆర్ ఫంక్షన్‌హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సమ్మేళన సభ కార్యక్రమంలో దేవ్‌సింగ్ తన రాజకీయ అరంగ్రేటాన్ని ప్రకటించారు. మేనిఫెస్టో, వాల్ పోస్టర్లు, పాంప్లెట్స్‌లను ప్రజల సమక్షంలో ఆవిష్కరించారు. రెండు సంవత్సరాలుగా పాఠశాల విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు అందిస్తున్న పుస్తకాల పంపిణీ, భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే తనకు వచ్చే వేతనాన్ని అన్ని వర్గాల ప్రజలకు అందిస్తానని, ఎలాంటి స్వార్థం లేకుండా పాలన చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ బాబురావు, రిటైర్డ్ ఏజీఎం రాంచందర్‌నాయక్, మాడూగూరి నాగేశ్వర్‌రావు, సామాజిక వేత్త దొంతి విజేందర్‌రెడ్డి, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాల్తీయ సారయ్య, ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు ముంజాల భిక్షపతిగౌడ్, వేణుగోపాల్, ప్రొఫెసర్ రవీందర్, పెట్టం రాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దేవ్ సింగ్

నేడు నేతకాని కుల సంఘ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న రాంబాబు

ఏటూరునాగారం: మండల కేంద్రంలో నేడు(సోమవారం) నేతకాని మహార్ కుల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు జాడి రాంబాబు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమావేశానికి కుల సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ జాతీయ చైర్మన్ గోమాస శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు ఏస్కూరి రాజమల్లు, భీమ్ సైనిక దళ్ రాష్ట్ర అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి హాజరవుతున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని నేతకాని కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సునారికాని బక్కయ్య, దిగొండ కాంతారావు, దుర్గం లక్ష్మీకాంత్, దిగొండ నరసింహారావు, పూసల నరసింహారావు, బోజారావు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న రాకేష్, నాయకులు

మల్హర్: మండలంలోని వల్లెకుంట గ్రామంలోని జబుద్వీపా త్రిశక్తి పీఠం ఆలయంలో నిర్వహించిన ముత్యాలమ్మ బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని బీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేష్ దర్శించుకోని, ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందురూ ఆయ్యూరారోగ్యలతో సంతోషంగా ఉండాలని, రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నట్లు రాకేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు తాజోద్దీన్, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జ్ సుమన్, మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ సమ్మయ్య, నాయకులు సమ్మయ్య, శ్రీశైలం, అరుణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోలాట పోటీలు



కోలాట కళా బృందాల మాస్టర్లను సన్మానిస్తున్న సభ్యులు

టేకుమట్ల: కోలాట కళా బృందం ఆధ్వర్యంలో మండలంలోని పంగిడిపల్లి అమ్మ గార్డెన్‌లో నిర్వహించిన టేకుమట్ల, మొగుళ్లపల్లి, చిట్యాల మూడు మండలాల స్థాయి కోలాట పోటీలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కోలాట కళాకారులు కోలాట ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా కోలాట కళా బృందం నిర్వాహణ కమిటీ చైర్మన్ పొల్సాని దేవేందర్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ జానపద కళల్లో ఒకటైన కోలాట ఆటను భవిష్యత్ తరాలకు తెలిపేందుకు ప్రతీ సంవత్సరం కోలాట పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడు మండలాల నుంచి మొత్తం 18 టీంలు పాల్గొనగా మొగుళ్లపల్లి మండలంలోని మెట్‌పల్లి ప్రథమ బహుమతి, పిడిసిల్ల ద్వితీయ బహుమతి, కొర్కిశాల తృతీయ బహుమతులు గెలుచుకున్నట్లు తెలిపారు. అనంతరం కోలాట కళా బృందాల మాస్టర్లను సన్మానిస్తున్న కళా బృందాల సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోలాట కళా బృందం మండల అధ్యక్షుడు పొలాల సౌబాగ్యలక్ష్మీ తిరుపతిరెడ్డి, మిట్టపెల్లి మల్లేష్ పాల్గొన్నారు.

ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం



నినాదాలు చేస్తున్న ఏబీవీపీ నాయకులు

ములుగు: ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట జాతీయ రహదారిపై ఏబీవీపీ జెండాను ఆ సంఘం పూర్వ రాష్ట్ర నాయకుడు గండ్రకోట కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి సమాజంపై అవగాహన అవసరం అని అన్నారు. జ్ఞానం, శీలం, ఏకత నినాదంతో ఏబీవీపీ ఎంతో మంది విద్యార్థులకు మార్గదర్శం చేసి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చిందని అన్నారు. ఏబీవీపీ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు గుజ్జుల నర్సయ్య మృతిని స్మరిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, మహేందర్, బాణాల రాజ్‌కుమార్, యాసం రాజ్‌కుమార్, సంగ రంజిత్, నగరపు రమేష్, బిక్కనూరి సుమన్, కొత్త సురేందర్, ఇమ్మడి రాకేశ్, రవికాంత్, దొంతిరెడ్డి రాకేశ్‌రెడ్డి, కోయిల కవిరాజు, రాజుయాదవ్, మమస్, శ్రీతన్, చందు, జశ్వంత్, నిర్మల్, అఖిల్, వరుణ్, సందీప్, సావర్కర్ పాల్గొన్నారు.

దళితుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

శాయంపేట : దళితుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యమిస్తున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. మండలంలోని కొప్పుల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని ఆయన చెప్పారు. మండలంలోని జోగంపల్లి శివారులోని చలివాగు ప్రాజెక్టు వద్ద రూ.10.21 కోట్ల వ్యయంతో చేపట్టిన సమగ్ర మరమ్మతు పనులకు జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి ఆయన ఆదివారం శంకుస్థాపన చేసి ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు నీటిని విడుదల చేశారు. అనంతరం జోగంపల్లి-కొప్పుల గ్రామాల మధ్య రూ.7 కోట్ల వ్యయంతో నిర్మించిన వంతెనను ప్రారంభించారు. తదనంతరం కొప్పులలో పద్మశాలీ, రజక కమ్యూనిటీ హాళ్లకు, వెటర్నరీ ఉపకేంద్రానికి, కొప్పుల సూర్యానాయక్ తండా బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.

ఘనంగా సీతక్క జన్మదిన వేడుకలు



ములుగు: దుస్తులు అందిస్తున్న నాయకులు



ఎస్ఎస్ తాడ్వాయి: కేక్ కట్ చేస్తున్న నాయకులు

ములుగు: ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క జన్మదిన వేడుకను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, సీతక్క కుమారుడు సూర్య ముఖ్య అతిథులుగా హాజరై అనాథ పిల్లలకు బట్టలు, పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను అందజేశారు. అనాథ విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా, పట్టణ అధ్యక్షుడు చింత నిప్పుల భిక్షపతి, ఎంపీటీసీ మావురపు తిరుపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళీ, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, జక్కుల రేవంత్‌యాదవ్, విజయాకర్ పాల్గొన్నారు.

ఏటూరునాగారం: ఎమ్మెల్యే సీతక్క జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సామాజిక ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిదంగా రక్తదాన నిధి కేంద్రంలో సుమారు 50 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు, అసెంబ్లీ ఇన్‌చార్జ్ ఇర్సవడ్ల వెంకన్న, పార్టీ మండల అధ్యక్షుడు రఘు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సీతక్కకు ప్రజలు మరింత ఆదరణ అభిమానాలను చూపించాలని కోరారు. మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, ఎంపీటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్, జిల్లా మైనారిటీ సీనియర్ నాయకులు ఖలీల్ ఖాన్, పీఏసీఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, నాయకులు బండారి లక్ష్మణ్, సులేమాన్, వావిలాల నర్సింహారావు, వావిలాల ఎల్లయ్య, కర్ల అరుణ, ముక్కెర లాలయ్య, రాధిక, పోషయ్య పాల్గొన్నారు.

ఎస్ఎస్‌తాడ్వాయి: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సీతక్క జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి బొల్లు దేవేందర్‌ముదిరాజ్ కేక్ కట్ చేసిన సీతక్కకు శుభాకాంక్షలు తెలిపారు. గౌరవ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతి, సహకార సంఘం మాజీ చైర్మన్ సాంబయ్య, సర్పంచ్ సునీల్ దొర, ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కల్యాణి, మహిళా మండల అధ్యక్షురాలు నాగమణి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు రవికుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్, నాయకులు వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఏటూరునాగారం: రక్తదానం చేస్తున్న నాయకులు

మంగపేట: మండల కేంద్రంలో జాతీయ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే, ధనసరి సీతక్క జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య హాజరై కేక్ కట్‌చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సీతక్క అభిమానులకు స్వీట్లు పంచారు. మండల పార్టీ అధ్యక్షుడు జయరాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సీతక్క యువసేన మండల అధ్యక్షుడు జగదీష్, ఆకు పవన్, తోట అశోక్ పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి



మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

మంగపేట: మండలంలోని వాడగూడెం పగిడిద్దరాజు, సమ్మక్క, సారక్క ఇసుక సొసైటీ అధ్యక్షుడు వాసం మల్లయ్యను బెదిరిస్తున్న బట్ట మురళీకృష్ణ, మంచర్ల నాగేష్ అనే ఇద్దరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు శోభన్, శ్రీను తదితరులు డిమాండ్ చేశారు. వాడగూడెంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గిరిజన గ్రామాల్లో తిరిగుతూ ఇసుక క్వారీల అనుమతులు తీసుకు వస్తామని చెపుతూ గిరిజన సొసైటీల నిర్వాహకులను మోసం చేస్తూ క్వారీలను బయట వ్యక్తులను అమ్ముకుని గిరిజనుల మధ్య గొడవలు సృష్టిస్తున్న మురళీకృష్ణ, మంచర్ల నాగేష్‌పై కేసు నమోదు చేయాలన్నారు. సమావేశంలో ఏకాంబ్రం, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.